జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 26 నవంబర్ 2025 పేజీలు : 14



2 లో..

**మహిళలకు ఆత్మగౌరవం పెంచిందుకే వడ్డీ లేని రుణాలు**

# అభివృద్ధిలో రాష్ట్రానికి దిక్సూచిగా మిర్యాలగూడ - ఎమ్మెల్యే బిఎల్ఆర్

- మహిళా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- మహిళా సంఘాలకు 10.10కోట్ల రుణాల చెక్కుల పంపిణీ
- మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ కేటాయింపు, ప్రత్యేక భవనాల నిర్మాణం
- స్థలం సేకరించాలంటూ అధికారులకు ఆదేశం
- వితంతు ఒంటరి మహిళలకు వెంటనే పెన్షన్ మంజూరు




**మిర్యాలగూడ, నవంబర్ 25,( ప్రజాజ్యోతి ):**

అభివృద్ధిలో మిర్యాలగూడ నియోజకవర్గం ను దిక్సూచిగా చేస్తామని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. పట్టణంలోని కళాభారతి ( మినీ రవీంద్ర భారతి )లో స్వయం సహాయక మహిళా సంఘాలకు 10.10 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీల మేరకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్లు, సన్న బియ్యం పంపిణీ చేస్తూ అభివృద్ధిలో దూసుకుపోతు ందన్నారు. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రత్యేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వడ్డీ లేని రుణాలను అందిస్తుందన్నారు. గతంలో మాదిరిగా కాకుండా మహిళలను కోటీశ్వరులను ...మిగతా 2లో




## ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్దపీట

2

- మహిళా సంఘాలకు రూ.13,16,00,000 ల రుణాల చెక్కుల పంపిణీ
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి



**గరిడేపల్లి,నవంబర్ 25,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కోటి రత్నం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని రికార్డులను ఆమె పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాల పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వ్యాధి నిరోధక కోల్డ్ చైన్ విధానాన్ని, ఆరోగ్య కేంద్రంలోని రిఫ్రిజిరేటర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ పుట్టిన ప్రతి ఒక్కరికి వ్యాధి నిరోధక టీకాలను వేయించాలన్నారు. పిల్లలకు అన్ని రకాల టీకాలు సకాలంలో 100% అందించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్, వి సి సి ఎం లతీఫ్, ఆరోగ్య కేంద్రం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులతో స్థానిక సంస్థ ఎన్నికల సలహాలు సూచనలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.



11 లో..



8 లో..

## ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికారులు ఎన్నికల నియమాలను తప్పకుండా పాటించాలి
ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులు అత్యంత బాధ్యతతో నిర్వహించాలి
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

# మహిళలకు ఆత్మగౌరవం పెంచిందుకే వడ్డీ లేని రుణాలు.

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే. బీర్ల ఐలయ్య.

రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ శోభారాణి.

ఆలేరు 25 ( ప్రజా జ్యోతి )

గత ప్రభుత్వాలు మహిళలను విస్మరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆత్మగౌరవం దెబ్బ తినకుండా ఉండడానికి ప్రతి ఒక సంక్షేమ పథకం వారి పేరు మీదనే ఉండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను తీసుకువస్తుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో వైఎస్ఎన్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ 15 సంవత్సరాల పిల్లల నుండి 60 సంవత్సరాల వరకు దాటిన మహిళలను సంఘంలో చేర్చుకొని వడ్డీ లేని రుణాలు ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఆలేరు నియోజకవర్గనికి ఏడున్నర కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో ఆలేరు అభివృద్ధిలో అగ్రగామిగా ముందుస్తున్నారని అధికారులను పొగిడారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో 3500 ఇండ్లు కట్టడంలో ఆలేరు నియోజకవర్గం ముందుంది అన్నారు. పేదవారు బీస్మెంటు కూడా కట్టలేని పరిస్థితిలో ఉంటే వారికి మహిళా సంఘాలు లోన్లు ఇచ్చి ఆదుకునేందుకు సంఘాలు ముందుంటునాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు రేషన్ కార్డు, ఉచిత బస్సు, సన్న బియ్యం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చి కోటి మంది మహిళలను కోటీశ్వరుడు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం ఎంచుకుందన్నారు. అందుకు ప్రజాపాలన ప్రభుత్వం ముందుంది అన్నారు. బస్సు ఎక్కేందుకే కాకుండా బస్సు ను కొనుక్కునేందుకే మహిళలకు రుణాలు ఇస్తున్నారన్నారు. అదేవిధంగా కరెంటుతో కాకుండా సోలార్ పెట్టేందుకు మహిళలు రుణాలు తీసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో అవసరమైతే మహిళలకు సిసి రోడ్లు వేయాలన్న కాంట్రాక్టులు మంజూరు చేస్తామన్నారు. ఆలేరును జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో అగ్రగాపైగా ఉంచిన మహిళా సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఆలేరులో పండుగ వాతావరణం గా మారడానికి కారణం మహిళా సంఘ సభ్యులే అన్నారు. ఆలేరును అగ్రగామిలో ఉంచేందుకు నాయకుడుగా కాకుండా సేవకుడిగా పని



చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, డిఆర్డిఓ నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, కమిషనర్ శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రేణుక, మండల మహిళా అధ్యక్షురాలు పిక్క మమత, మాజీ ఎంపీపీ అశోక్,పార్టీ టౌన్ అధ్యక్షుడు ఎజాస్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్, పల్లవి, స్రవంతి ,సుజాత, పార్టీ నాయకులు పోరెలా సతీష్, ముదిగొండ శ్రీకాంత్, తురపాటి తిరుపతి, తుంగ కుమార్, గాజుల దశరథ, శ్రీనివాస్ రెడ్డి, అంగడి ఆంజనేయులు, సుంకరి విక్రమ్, బుగ్గ నవీన్, సైదాపురం సురేష్, పరం జ్యోతి,మురళి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిలో రాష్ట్రానికి దిక్సూచిగా మిర్యాలగూడ - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మహిళా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది -

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మహిళా సంఘాలకు 10.10కోట్ల రుణాల చెక్కుల పంపిణీ

మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ కేటాయింపు, ప్రత్యేక భవనాల నిర్మాణం

స్థలం సేకరించాలంటూ అధికారులకు ఆదేశం

వితంతు ఒంటరి మహిళలకు

వెంటనే పెన్షన్ మంజూరు

(మొదటి పేజీ తరువాయి)







చేయాలన్న లక్ష్యంతో ఆర్టీసీ బస్సుల నిర్వహణ, రైస్ మిల్లులో ఏర్పాటు, పెట్రోల్ బంకుల నిర్వహణ, ఐకెపి సెంటర్ల నిర్వహణ మహిళలకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు నియోజకవర్గంలోని మహిళలకు ఇంటి పెద్దన్నగా నిరంతరం తాను అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మహిళను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఎక్కువ పథకాలలో మహిళలని లబ్ధిదారులుగా చేర్చడమే అందుకు నిదర్శనం అన్నారు. మహిళలు ఆర్థిక పురోగతి సాధించేందుకు గతంలో చిన్న చిన్న వ్యాపారాల నిర్వహణ ఉండగా ప్రస్తుతం మహిళా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల బాధ్యత, ఆర్టీసీకి అద్దె బస్సులు నడపటం, రైస్ మిల్లుల ఏర్పాటు తో మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. బ్యాంకు లింకేజీ కింద ఇస్తున్న రుణాలు, పొట్టి లేని రుణాల ద్వారా మహిళలు నూతన ఆలోచన విధానాలతో ఆర్థికంగా ఎదగాలని కోరారు. మిర్యాలగూడలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసుకునేందుకు మంజూరి ఇస్తున్నామన్నారు. అందుకోసం,మరియు మహిళా సంఘాల సమావేశం కోసం ప్రత్యేకించి భవన నిర్మాణం ఏర్పాటుకు మంజూరి ఇస్తున్నామని, వాటి నిర్మాణానికి స్థల సేకరణ చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించారు. వితంతువులు, ఒంటరి మహిళలకు దరఖాస్తు చేసుకున్న వెంటనే పెన్షన్లు అందించేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ తమది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధిలో దూసుకుపోతున్న కాంగ్రెస్ సర్కారుకు ప్రజలు అండగా నిలిచి స్థానిక ఎన్నికలలో సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డి ఆర్డిఓ పి డి శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, తహసిల్దార్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్దపీట

హాలియా,నవంబర్25(ప్రజా జ్యోతి)

దేశ ప్రగతి మహిళల అభివృద్ధిపై ఆధారపడి ఉంటుందని,ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని చైతన్య ఫంక్షన్ హాల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన సంభావన సంఘం మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రూ13,16,00,000 ల రుణాల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరు మీదనే అమలు చేయడం ఇందుకు నిదర్శనం.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలే అందించడమే కాకుండా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఇందులో భాగంగానే మహిళలకు పెట్రోల్ బంకులు,సోలార్ యూనిట్లు,ఆర్టీసీ బస్సులు,చిన్న మధ్య తరహా పరిశ్రమలు స్థాపనకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని వివరించారు.ప్రతి రంగంలో మహిళలను భాగస్వాములనూ చేస్తూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలుస్తున్నారని వెల్లడించారు.జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.అనంతరం మహిళలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి,మార్కెట్ చైర్మన్ లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, బిపిఎం శ్రీనివాస్,తహసిల్దార్ రఘు, మాజీ జెడ్ పి టి సి లు నందికొండ రామేశ్వరి, గాలి రవి కుమార్, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, చింతల చంద్రారెడ్డి,వెంపటి శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్,కృష్ణా నాయక్,సర్వయ్య,బుచ్చిరెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్,పిల్లి ఆంజనేయులు,రాజేందర్ రెడ్డి, మర్ల చంద్రారెడ్డి,నకిరేకంటి సైదులు మాదిగ మహిళా నాయకులు పద్మ,సువర్ణ, మాలే అరుణ, సవభావన సంఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ..

**ఇండ్లు లేని ప్రతి పేదవానికి ఇండ్లు నిర్మిస్తాం**

**ఇందిర ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ..**

**ఇండ్లు రానివారు అధైర్య పడొద్దు.**

**దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్..**

**దేవరకొండ, నవంబర్ 25(ప్రజా జ్యోతి)**

రాబోయే 3 సంవత్సరాలలో దేవరకొండ నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలకు పదివేల ఇండ్లు నిర్మించి ఇస్తామని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.



మంగళవారం ఆయన దేవరకొండ నియోజకవర్గ కేంద్రం లోని తన క్యాంపు కార్యాలయంలో నేరేడుగొమ్ము, చందంపేట, చింతపల్లి మండలాలకు చెందిన 5 గ్రామాలలోని 115 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నదని తెలిపారు. అర్హత ఉండి ఇందిరమ్మ ఇండ్లు రాని లబ్ధిదారులకు లాటరీ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఎంపిక చేయడం జరిగిందని, ఇల్లు రాకుండా మిగిలిపోయిన వారు నిరాశ పడవద్దని, అనంతరం వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని తెలిపారు. దేవరకొండ పట్టణంలో గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సరైన వసతులు లేని కారణంగా లబ్ధిదారులకు ఇబ్బందులు కలుగుతాయని ,మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన బడ్జెట్ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల కాలనీలకు అవసరమైన సిసి రోడ్లు, మురుగు కాల్వలను పెండింగ్ లేకుండా మంజూరు చేయించే బాధ్యత తాను తీసుకుంటానని, ఇందుకుగాను పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు అంచనాలను రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు చాలా బాగున్నాయని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు ఇవ్వలేదని, రాబోయే మూడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం 5 లక్షల చొప్పున ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇస్తున్నదని, ఇందులో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలో ప్రతి సంవత్సరం 3500 చొప్పున రాబోయే మూడేళ్లలో పదివేల ఇల్లు కట్టించి ఇస్తామని అన్నారు. ఇండ్లు అసంపూర్తిగా ఉన్న గ్రామాలలో ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం పట్టాలు పంపిణీ చేస్తున్న 5 కాలనీలకు సంబంధించి మౌలిక సదుపాయాలకు అంచనాలు సమర్పించాల్సిందిగా ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, ముఖ్యంగా సన్నబియ్యం, ఉచిత బస్సు ,సన్నధాన్యం పండించిన రైతులకు 500 రూపాయల బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, సబ్ స్టేషన్ల నిర్మాణం వంటివి చేపట్టడం జరిగిందన్నారు. 2027 డిసెంబర్ నాటికి ఎస్ ఎల్ బి సి , పెండ్లిపాకల పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నదని, అలాగే డిండి పూర్తి అయితే 1,50,000 ఎకరాలకు సాగునీరు వస్తుందని, డిండి కి రాష్ట్ర ముఖ్యమంత్రి 1800కోట్ల రూపాయలు మంజూరు చేశారని వెల్లడించారు.దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఐదు గ్రామాలలో 115 మంది



లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో భాగంగా దేవరకొండ నియోజకవర్గం లో ఇప్పటివరకు 3325 ఇండ్లు గ్రౌండింగ్ పూర్తయి వివిధ దశలలో ఉన్నాయని, ఇంటి స్థలం లేక కట్టుకోవడానికి అర్హత ఉన్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కాలనీతోపాటు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో తాగునీరు, విద్యుత్తు, వంటి అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, డిఎస్పీ శ్రీనివాసరావు, తదితరులు మాట్లాడారు.కాగా నేరేడు గోమ్మలో 20 మంది లబ్ధిదారులకు, ఇదే మండలం ఎనుగోతు తండాలో 25 మంది లబ్ధిదారులకు, చందంపేట మండలం, గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు, చింతపల్లి మండలం అనాజిపూర్ గ్రామానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు, ఇదే మండలం నిలవలపల్లికి చెందిన 20 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను శాసనసభ్యులు పంపిణీ చేశారు.సంబంధిత మండలాల తహసిల్దారులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, పిఎసిఎస్ చైర్మన్ లు ,అధికారులు,తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ.



**ఆలేరు నవంబర్ 25 ( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గాని మురళి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలను అందించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వి బి కే రాజ్యలక్ష్మి, ఆశయ, నరేష్, మహిళా సంఘం నాయకురాలు, అంగన్వాడి టీచర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి కేంద్రంలో విద్యుత్ అంతరాయం

**నార్కట్ పల్లి, నవంబర్ 25( ప్రజా జ్యోతి ):**

వైండనింగ్ వర్క్ లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ట్రాన్స్ఫార్మర్ మరియు కరెంటు వైర్ ఫిట్టింగ్ చేయడానికి నార్కట్పల్లి టౌన్ లో బుధవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పవర్ సప్లై వేయడం జరుగుతుందని, కావున వినియోగదారులు సహకరించాలని ఈ చంద్రశేఖర రావు కోరారు.

## పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కి వినతి

**నాంపల్లి,నవంబర్,25(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఏఐఎస్ఎఫ్ నాయకులు మంగళవారం సందర్శించి, విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ పాఠశాలలో సమస్యలను విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్త చెదారంతో నిండి ఉందని దీని వలన పందులు, కుక్కలు సంచారం చేస్తున్నాయని, అలాగే పాములు తేళ్లు వస్తున్నాయని వాపోయారు. దీనివలన విద్యార్థులకు




పలు రకాల వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు. సైన్స్ ల్యాబ్ , మరుగుదొడ్లు, మూత్రశాలలు సరిపడా లేవని, పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని నాంపల్లి మండల తహసీల్దార్ దేవా సింగ్ కు వినతిపత్రం సమర్పించారు. పాఠశాల పాఠశాల సమస్యలు పరిష్కారం చేయకపోతే తమ సంఘం ఆందోళన చేస్తుందన్నారు. ఆయన వెంట మండల నాయకులు అన్నేపాక అనిల్, మల్లికార్జున్, ప్రవీణు,తరుణ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విప్ ఐలయ్యకు ఘన సన్మానం.

**ఆలేరు నవంబర్ 25 ( ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు డిసిసి అధ్యక్షులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆలేరు మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షులు జాంగిర్ ,నాగరాజు, మహేష్, నాయకులు ఆంజనేయులు, విక్రమ్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



# ఇలా, వచ్చి.. నిరాశ్రయుల యోగక్షేమాలు ఆలకించారు





## నిరాశ్రయులకు, నిర్భాగ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు

## షెల్టర్ భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మిర్యాలగూడ, నవంబర్ 25,( ప్రజాజ్యోతి ):**

విధి నిర్వహణలోఅంకితభావంతో పనిచేస్తుందన్న పేరున్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూర్యుడు ఉదయించక ముందే మిర్యాలగూడ పట్టణంలోని ప్రకాష్ నగర్ లో ఉన్న నిరాశ్రయుల విశ్రాంతిభవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిరాశ్రయులతో ముఖాముఖి మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. షెల్టర్ హాల్ లో సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. కుటుంబ నిర్లక్ష్యానికి, విధి వక్రీకరించి నిరాశ్రయులుగా మారుతున్న వారి బాగోగులు చూసుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గుర్రప్ప గూడెం కు చెందిన సైదిరెడ్డి అనే నిరాశ్రయుని యోగక్షేమాలను ప్రత్యేకంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిరాశ్రయుల భవనాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రమైన భోజనాన్ని అందించాలని, ఆరోగ్య పరీక్షలు నిర్వహించే సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 6 గంటల పాటు మిర్యాలగూడ నియోజకవర్గం లో పర్యటిస్తూ పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో పాలుపంచుకొని తన ఉద్యోగ నిబద్ధతను మరోసారి చాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, తహసిల్దార్ సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, ఆర్ ఐ రామకృష్ణ, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు

## కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

## దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్.

**దేవరకొండ, నవంబర్ 25(ప్రజా జ్యోతి )**

స్వయం సహాయక మహిళా సంఘాలను బలోపేతం చేయాలన్న తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీలో భాగంగా మంగళవారం ఆయన దేవరకొండ నియోజకవర్గం లోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గానికి సంబంధించి 11.93 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలు బాగుంటే కుటుంబాలు బాగుంటాయని, తద్వారా గ్రామాలు, జిల్లా బాగుపడుతుందని అన్నారు. గడచిన 10 సంవత్సరాలలో గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పటినుండి మహిళా సంఘాలను పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లిస్తున్నందున బ్యాంకర్లు కోట్లాది రూపాయలను మహిళలకు రుణంగా ఇస్తున్నారని, ఇది వారిపైఉన్న విశ్వాసం ,నమ్మకానికి నిదర్శనమని అన్నారు. వడ్డీ లేని రుణాలతో పాటు బ్యాంకు లింకేజీ కింద పెద్ద మొత్తంలో రుణాలను ఇవ్వడం జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని ,మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, బస్సు కొనుగోలు ద్వారా ఆదాయం వచ్చేలా ప్రభుత్వం ఆకాశం కల్పించిందని, అలాగే నల్గొండలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంపు నిర్వహణ కల్పించడం జరిగిందని,భవిష్యత్తులో దేవరకొండకు సైతం పెట్రోల్ పంపును ఏర్పాటు చేయిస్తామని తెలిపారు .రానున్న రోజుల్లో మహిళా సంఘాలు బలోపేతం కావాల్సి ఉందని, సంఘాల సమస్యలను తీర్చి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. నియోజక వర్గం లో ప్రస్తుతం 61,000 మంది స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారని, 5000 పైగా సంఘాలు ఉన్నాయని తెలిపారు . సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా అర్హులైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం



రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా ,రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్నబియాన్ని ఇస్తున్నదని, సన్న బియ్యంతో పాటు , సన్న ధాన్యం పండించే రైతులకు 500 రూపాయల బోనస్, రైతు భరోసా వంటివి అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తున్నదని, దేవరకొండ నియోజకవర్గం లో మొత్తం 17 వేల ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నదే లక్ష్యం గా పెట్టుకున్నామని ఆయన వెల్లడించారు. గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ ,తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి అధికారులు, మండల ,డివిజన్ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు , తదితరులు హాజరయ్యారు.

# స్థానిక ఎన్నికలలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం.

## జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి.

**ఆలేరు నవంబర్ 25 (ప్రజా జ్యోతి)**

స్థానిక ఎన్నికలలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీ వీరారెడ్డి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిషత్ లోని సమావేశ మందిరంలో జరిగిన స్థానిక సంస్థల స్టేజ్ వన్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు నోటిఫికేషన్ ఇవ్వడం మొదలుకొని నామినేషన్ పత్రాలను స్వీకరించడం, వాటి జాబితాను ప్రచురించడం, పరిశీలన చేపట్టడం, స్క్రూట్నీ చేయడం నుండి ఓటర్ల తుది జాబితా ప్రచురించే వరకు స్టేజి వన్ అధికారుల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పారదర్శకంగా ఉండి తగు జాగ్రత్తలతో వారి విధులను నిర్వహించాలని కోరారు. ఆలేరు మండలంలోని నాలుగు క్రాస్టర్లకు సంబంధించి నలుగురు స్టేజ్ వన్ అధికారులు, నలుగురు అసిస్టెంట్ స్టేజ్ అధికారులు నియమింపబడ్డారని, కొలనుపాక, శారాజుపేట, కొల్లూరు,గుండ్లగూడెంలలో రిటర్నింగ్ అధికారులు ఆయా గ్రామాలకు సంబంధించి విధులు నిర్వహిస్తారని అన్నారు.





నోటిఫికేషన్ నాటి నుండి మూడు రోజులు నామినేశ్వన్లను స్వీకరించాలని, నాలుగవ రోజు ఆ నామినేషన్ల పరిశీలన చేయాలని, ఆరోజు ప్రభుత్వ సెలవు ఉన్నప్పటికీ నాలుగో రోజు సాయంత్రం ఐదు గంటల వరకు పరిశీలించాలని అన్నారు. ఏడవ రోజు మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్ ఉపసంహరించుకోవడానికి అవకాశం ఉంటుందని, అనంతరం అదే రోజు సాయంత్రం పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా వెలువరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఎన్నికల శిక్షణాధికారులు దూడల వెంకటేష్, ఎం తిరుపతిరెడ్డి, ఆర్ ఓ లు వెంకటయ్య, ఆకుల వేణుగోపాల్, దాసరి మంజుల, కే రమాదేవి, శ్రీనివాస్, ఏ ఆర్ ఓ లు చంద్రశేఖర్, కాజా అలీ, శ్రీధర్, కాంతారావు, నాగేశ్వరరావు మరియు మండల లోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కోదాడ డీఎస్పీగా ఆర్. శ్రీనివాసరెడ్డి బాధ్యతలు స్వీకరణ

**కోదాడ టౌన్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):**



కోదాడ డీఎస్పీగా ఆర్. శ్రీనివాస్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇక్కడ పని చేసిన డిఎస్పి శ్రీధర్ రెడ్డి సివిల్ సప్లై ఆఫీస్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో శ్రీనివాసరెడ్డి బాధ్యత స్వీకరిస్తారు. ఈ సందర్భంగా ఆయన డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేర నియంత్రణ, ప్రజల భద్రత, శాంతి%–%భద్రత పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ప్రజలకు అందుబాటులో ఉండేలా పోలీస్ విభాగం పని తీరును మరింత మెరుగుపరిచే దిశగా కృషి చేస్తామని తెలిపారు. యువతలో పెరుగుతున్న నేర రేటును అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.కార్యక్రమంలో సబ్ డివిజన్ సిఐలు, ఎస్ఐలు,పోలీస్ అధికారులు పుష్ప గుచ్చాలు అందజేసి స్వాగతం పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపురం మండలంలో ఎస్సీలకు 4, బీసీలకు నాలుగేనా..!?

## ఇది ఎలా సాధ్యం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న ప్రజలు, బీసీ నాయకులు

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 25, (ప్రజాజ్యోతి) : గ్రామ పంచాయతీల రిజర్వేషన్లను ఏ ప్రాతిపదికన కేటాయించారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఎస్సీలకు బీసీలకు సమానంగా నాలుగు గ్రామపంచాయతీ చొప్పున కేటాయించడంతో పలువురు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. రిజర్వేషన్లను మండలాన్ని యూనిట్ గా తీసుకున్నారా..? డివిజన్ ను యూనిట్ గా తీసుకున్నారా..? లేదంటే నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని రిజర్వేషన్లను కేటాయించారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో రిజర్వేషన్లలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, బిసి సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. మునుగోడు నియోజకవర్గం లోని సంస్థాన్ నారాయణపురం మండలం లో 31 గ్రామపంచాయతీలు ఉండగా బీసీలకు కేవలం 4 గ్రామపంచాయతీలు మాత్రమే కేటాయించడంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. 31 పంచాయతీలలో 14 గిరిజనలకు, బీసీలకు 4 పంచాయతీలు, ఎస్సీలకు 4 పంచాయతీలు కేటాయించగా జనరల్ కేటగిరీకి 11 గ్రామపంచాయతీలను కేటాయించారు. 31 గ్రామపంచాయతీలు ఉన్న మండలంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 23 శాతం బీసీలకు కేటాయిస్తే కనీసం 8 గ్రామపంచాయతీలైన బీసీలకు రావాలని బిసి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఎస్సీలకు, బీసీలకు నాలుగు చొప్పున సమానంగా గ్రామపంచాయతీలు కేటాయించి జనరల్ కు పదకొండు ఎలా కేటాయిస్తారని ప్రశ్నిస్తున్నారు. మునుగోడు నియోజకవర్గంలోని 7 మండలాలలో 160 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో బీసీలకు 38, ఎస్సీలకు 28, ఎస్టీలకు 20, కాగా జనరల్ కేటగిరీకి 74 కేటాయించారు. నియోజకవర్గంలోని చండూర్, మునుగోడు, మర్రిగూడెం, నాంపల్లి, గట్టుప్పల మండలాలు నల్లగొండ జిల్లా లో ఉండగా, సంస్థాన్ నారాయణపురం ,చౌటుప్పల్ మండలాలు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఉన్నాయి.

# ప్రజాపోరాటాలలో భూపాల్ రెడ్డి సేవలు మరువలేనివి : ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**చౌటుప్పల్, నవంబర్ 25 ( ప్రజా జ్యోతి )**

: చౌటుప్పల్ మాజీ సర్పంచ్, సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల భూపాల్ రెడ్డి మరణం కమ్యూనిస్ట్ ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు తీరని లోటని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. చౌటుప్పల్ లో చింతల భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను మంగళవారం ఆయన కలిసి పరామర్శించారు, ఈ సందర్భంగా చింతల భూపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ చౌటుప్పల్ ప్రాంతంలో ఓ గొప్ప వామపక్ష నాయకుడిని కోల్పోవడం బాధాకరమని, భూపాల్ రెడ్డి పోరాటం ఎంతోమందికి ఈ ప్రాంతంలో స్ఫూర్తినిచ్చిందని, రైతాంగానికి పిలాయిపల్లి కాల్వ ద్వారా సాగునీరు కోసం అనేక దఫాలుగా ఉద్యమాన్ని నిర్వహించి సాగునీరు సాధించడంలో భూపాల్ రెడ్డి క్రియాశీలకమైన పాత్ర వహించారన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపడంలో ముందుచూపుతో వ్యవహరించే వారని, చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. సిపిఎం పార్టీలో అంచలంచెలుగా చౌటుప్పల్



ప్రాంతంలో అగ్రశ్రేణి నాయకుడు ఎదగడం జరిగిందని, ఆయన అడుగుజాడల్లో అనేక మంది యువత పార్టీలోకి వచ్చారని, భూపాల్ రెడ్డి ఆశయ సాధన కోసం వామపక్షలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్గు కృష్ణారెడ్డి, పగిళ్ల మోహన్ రెడ్డి, బండారు నరసింహ, ఎండి పాషా, గోశిక కరుణాకర్, కొండూరు వెంకటేష్, దండ అరుణ్ కుమార్, ఉడుత రామలింగం, రొండి నరసింహ, టంగుటూరు రాములు, బద్దుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటున్న మహిళా రేఖా రెడ్డి

## గ్రామంలో తీవ్ర ఆగ్రహం!

**గుండాల, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):**





గుండాల మండలంలోని అనంతరం గ్రామానికి చెందిన జిల్లపల్లి లక్ష్మీనారాయణ తండ్రి (అంజయ్య) నిరుపేద కుటుంబం ప్రభుత్వం ద్వారా కేటాయించిన సర్వే నెంబర్ 147లో ఇల్లు నిర్మించుకునే ప్రయత్నం చేస్తుండగా, అదే గ్రామానికి చెందిన రేఖా రెడ్డి అనే మహిళ అడ్డుకోవడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. 2009లో అప్పు చేసి చట్టబద్ధంగా కొనుగోలు చేసిన ఈ స్థలంలో, ఎన్నాళ్లుగానో కలలుగన్న ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టగా, రేఖా రెడ్డి ఒత్తిడితో పనులు ఆగిపోయాయని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ రికార్డులు కూడా స్థలం చట్టబద్ధమని తెలుపుతున్నప్పటికీ, "రెండు మూడు రోజుల్లో వివరణ ఇస్తాం" అంటూ కార్యదర్శి అలసత్వం చూపుతున్నారని గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఈ కుటుంబానికి మానసికంగా తీవ్ర దెబ్బ తగిలింది. "అప్పు చేసి ఇల్లు కట్టాలన్నా%ౌ% ఇప్పుడు ఆ కలలు చిగురుటాకులైపోయాయి" అని బాధతో చెబుతున్న అంజయ్య కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు.

# పిడిఎస్యు జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**పులి రాఖి, పి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శి**

**కోదాడ టౌన్,,నవంబర్ 25 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో నేడు జరిగే పి డి ఎస్ యు సూర్యాపేట జిల్లా 23వ మహాసభలను విజయవంతం చేయాలని పి డి ఎస్ యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖి పిలుపునిచ్చారు.

కోదాడ పట్టణంలోని ప్రభుత్వ కాలేజీ హాస్టల్ లో జరిగిన సమావేశంలో పి డి ఎస్ యు డివిజన్ కార్యదర్శి పులి రాఖి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగమును ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, విద్యా కాషాయకరణ చేయడానికి అనేక కుట్రలు చేపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య అనేది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి, సమాజ నిర్మాణంలో అభివృద్ధికి తోడ్పడాలి కాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం వాటికి విరుద్ధంగా నేడు విద్యా రంగమును భ్రష్టు పట్టిస్తూ విద్యార్థుల సమస్యలను విస్మరిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్లు ఇవ్వకుండా విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తున్నాయని విమర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పి డి ఎస్ యు బలమైన పోరాటాలు నిర్వహించిందని ఆ పోరాటాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడానికి సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 26న సూర్యాపేట జిల్లా 23వ మహాసభలను నిర్వహించుకుంటుంది. ఈ మహాసభలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, పి డి ఎస్ యు జాతీయ నాయకులు పి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు పాల్గొని ప్రసంగిస్తారని తెలియజేశారు. ఈ సమావేశంలో సాయిరాం, సైదులు, వేణు, సంతోష్, భాను, శ్రీమంత్, చరణ్ తదితరులు పాలొగొన్నారు.



# మోతె లో బురద బుజబుజ.....

## ప్రధాన రహదారి పక్కన కంపు కొడుతున్న బురద మడుగు...

## పేరుకే మండల కేంద్రం పరిశుభ్రత శూన్యం....



**మోతె నవంబర్25 (ప్రజా జ్యోతి ):**

మోతె మండల కేంద్రంలో రోడ్డు ప్రక్కన బురద గుంటలు దుర్వాసనతో దర్శనమిస్తున్నాయి. మండల కేంద్రం అంటే మిగతా గ్రామ పంచాయతీలకు ఆదర్శంగా ఉండవలసినటువంటి పరిస్థితి నుండి స్తంభించిన పారిశుద్ధ్యంతో వాళ్ళు వీధులు పలు రోడ్ల పక్కన బురద బుజ బుజ అంటూ మండల అభివృద్ధిని శంకించేటువంటి చిత్రం దర్శనమిస్తుంది. పేరుకే మండల కేంద్రం గానీ పరిశుభ్రత శూన్యం అని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు ఏం చేస్తున్నారో పారిశుద్ధ్య కార్మికులు పని ఏమైందో. పంచాయతీ కార్యదర్శి ఏం విధులు నిర్వహిస్తున్నారో అనే ప్రశ్నలు మండల కేంద్ర ప్రజలు లేవనిస్తూ ఉన్నారు. ఏ కాలమైనా బురద మాత్రం ఎప్పటిలాగే రోడ్లపై పేరు పోయిన వరద కారణంగా ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చిన్నపాటి వర్షం కురిసిన రహదారుల బురదమైన మారిపోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారిపై పాఠశాలకు వెళ్లే పిల్లలు ఉద్యోగులు వృద్ధులు గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే బురదలో ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో కరెంట్ షాక్ గురై గేద మరణించినా కూడా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్లకు శాశ్వత మరమ్మతులు చేసి బురదని తొలగించి డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**మోతె గ్రామస్తుడు : గురిజాల పరమేష్**

పేరుకే మండల కేంద్రం గానీ ఎన్ని సంవత్సరాల గడిచిన మోతె మండల కేంద్రం అభివృద్ధి చెందుతున్న నా ఆశ మాలో లేదు, ఎమ్మార్వో ఆఫీస్ నుండి మొదలుకొని పోలీస్ స్టేషన్వరకు అధికారులు చొరవ తీసుకొని రోడ్లకు ఇరువైపులా సైడ్ కాలువలను తీసుకొని నిర్మించాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# దళితుల భూముల్లో డ్రైనేజీ నిర్మాణం సరికాదు

### డ్రైనేజీ నిర్మాణం పనులను నిలిపివేయాలి

### డ్రైనేజీ నిర్మాణ పనులు ఆపాలంటూ వినతిపత్రం అందజేత





**కోదాడ టౌన్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):**

ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల కోదాడ పట్టణ పరిధిలోని అనంతగిరి రోడ్డు చెరువు సమీపంలో మున్సిపాలిటీ అధికారులు దళితుల భూముల్లో డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం సరికాదని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల అధ్యక్షులు చింతాబాబు మున్సిపల్ అధికారులను కోరారు. మంగళవారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మేనేజర్ ను కలిసి సమస్యను వారికి వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ఇచ్చిన మాన్యం పట్టాలతో దళితులు సాగు చేసుకుని ఉపాధి పొందుతున్నారని అదేవిధంగా పక్కన ఉన్న పట్టాభూమి కలిగిన ఇతరుల ఫ్లాట్ ల మధ్యలో నుండి డ్రైనేజీ నిర్మించే నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. రోడ్డు కు ఇరుపక్కల నిర్మిస్తే ఎవరికీ ఎటువంటి అభ్యంతరం ఉండదని తెలిపారు. వెంటనే కలెక్టర్ ఆర్ డి ఓ కమిషనర్ జోక్యం డ్రైనేజీ నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వారి వెంట ఈశ్వర్ ముస్లిం మైనార్టీ నాయకులు అన్ను, చింత సహదేవ, రాంబాబు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాలు మహిళల ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయి

### రెండు సంవత్సరాలలో మహిళలకు ఎన్నో పథకాల అమలు చేశాం

### 1 కోటి 24 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన ... తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు.

**తుంగతుర్తి, నవంబర్ 25,(ప్రజా జ్యోతి)**

మహిళా సంఘాలను బలోపేతం చేసి వారిని ఆర్థికంగా ముందు వరుసలో నిలబెట్టడం ప్రభుత్వ లక్ష్యం అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో



జరిగిన తుంగతుర్తి నియోజకవర్గ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో గల 1724 మహిళా సంఘాలకు 1,24,77,978 రూపాయలు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో జరుపుకోవడం సంతోషంగా ఉన్నదని తెలిపారు.గత ఎన్నికల సందర్భంగా మహిళ సంఘాలను ముందు వరుసలో నిలబెడతామని, ప్రతి స్కీమ్ మహిళా పేరుమీదనే అమలు చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఉచిత బస్సు ప్రయాణం మీద మొదటి సంతకం చేశామని, గృహలక్ష్మి పేరు మీద 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నామని, రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ, పేదలకు ఉచిత చీరలు పంపిణీ చేస్తున్నామని, మహిళల చేతిలో సంసారం భద్రంగా ఉంటుందని వారికి ఎక్కువ స్కీములు అమలు చేస్తున్నామని అన్నారు. మహిళల చేతిలో 10,000 పెడితే వాటిని రెట్టింపు చేస్తారని అందుకే వారి పేరు మీద మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ కరెంటు యూనిట్లు, పెట్రోల్ బంకులు, బస్సులు కొనిపెట్టి వాటిని ఆర్టీసి కి అద్దెకి ఇచ్చే విధంగా మహిళా సంఘాలకు అవకాశం ఇస్తున్నామని తెలిపారు. మహిళలు సంసారం పిల్లలు బాగా ఉండాలని కోరుకుంటూ తలవంచకుండా బ్రతుకుతారని, మహిళలను మనము ఎంత గౌరవిస్తే వారు అంత ఉన్నత స్థానంలో ఉంటారని మహిళల చేతిలో రాజ్యం భద్రంగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళ ఊరికి సర్పంచ్ గా ఉంటే ఆ ఊరికి గౌరవం, నిజాయితీ, ధైర్యం ఉంటుందని మహిళలకు సముచిత స్థానం ఈ ప్రభుత్వం కల్పిస్తున్నదని, మహిళలు తమ పిల్లలను మగ ఆడ బేధం లేకుండా బాగా చదివించే బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. మహిళలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న చీరలు మంచిగా ఉన్నవని చాలామంది మహిళలు చీరలు ధరించి రావటం సంతోషంగా ఉన్నదని వారితో ప్రత్యేకంగా ఫోటోలు దిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెల్లెలు, అక్కల కోసం నాణ్యతతో కూడిన చీరలను తయారు చేయించి పంపిణీ పంపిణీ చేయిస్తున్నారని, వాటిని కట్టుకొని మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని, రాష్ట్రవ్యాప్తంగా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో నూతన జూనియర్ కాలేజీ మంజూరు చేయబడిందని, తొండలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ మంజూరు చేయించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఎ పి డి వి వి అప్పారావు, డి పి ఓ యాదగిరి, తిరుమలగిరి ఎంపీడీవో లాజర్, తాసిల్దార్ హరి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి నరేష్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకన్న, డిపిఎం బెనర్జీ, మహిళా మహిళా గ్రూప్ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# గుడిపాటి నర్సయ్యను కలిసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్

**తుంగతుర్తి, నవంబర్ 25,(ప్రజా జ్యోతి)**

సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన గుడిపాటి నర్సయ్యను మంగళవారం యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్ యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోమ్లా నాయక్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామదుగు నవీన్ చారి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మరికంటి వెంకటేష్, మహేందర్ ఉన్నారు.



# జన్మనిచ్చిన మాతృత్వాన్ని గౌరవిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**తుంగతుర్తి, నవంబర్ 25,(ప్రజా జ్యోతి):**

సృష్టికి మూలం మహిళయేనని, జన్మనిచ్చిన మాతృత్వాన్ని గౌరవించడమే కాంగ్రెస్ ప్రభుత్వధ్యేయమని, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.మహిళా సాధికారతకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి, మొట్టమొదట మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కలిగించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనాధికారం చేపట్టిందని అన్నారు. మహిళ శక్తితో కుటుంబం అభివృద్ధి సాధిస్తుందని, మహిళలు స్వశక్తితో ఆర్థికంగా పురోగతి సాధించాలని ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు.మహిళ సంఘాల సభ్యులతో పాటు సంఘాల్లో లేని మహిళలను ఒక సంఘంగా ఏర్పాటుచేసి ఇందిరమ్మ కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేస్తూ ఇందిర మహిళ శక్తి చీరలను పంపిణీ చేయాలని అన్నారు. అనంతరం మహిళలకు మహిళ శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలకల వెంకన్న, పంచాయతి కార్యదర్శి సింగం శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోతి యాకయ్య,మాజీ ఎంపిటిసి కేతిరెడ్డి లత,వివోఏ రామగిరి ఉమా, నాగేశ్వరరావు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దారికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాలి

## సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రం అందజేత

**కోదాడ టౌన్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):**

దారికి అడ్డుగా ఉన్న చెట్లను తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలంటూ 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చామర్తి బ్రహ్మం మున్సిపల్ అధికారులను కోరారు. మంగళవారం స్థానికులతో కలిసి మున్సిపల్ మేనేజర్ ను కలిసి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఇటీవల శ్రీమన్నారాయణ నగర్ లో అనేక బ్యాంకులు, వ్యాపార సంస్థలు రావడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడి నిరంతరం రద్దీగా ఉంటుందని ఎల్ఐసి ఆఫీసు వద్ద యూటర్న్ చిన్నగా ఉండడంతో దాని పక్కనే చెట్టు బైకులు పార్కింగ్ చేయడంతో స్థానికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదేవిధంగా



ఎన్ఆర్ఎస్ కాలేజీ వద్ద భారీ చెట్టుకొమ్మ దారికి అడ్డుగా ప్రమాదకరంగా ఉందని రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి చెట్లను తొలగించి సమస్యను పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వారి వెంట బొడ్డు వీరయ్య, మట్టపల్లి రావు, పెద్దినేని రామారావు తదితర వార్డు స్థానికులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో సమస్యల పరిష్కారం: గంధం పాండు సేవా స్ఫూర్తి

### ప్రజల కష్టాలను తీర్చిన కాంగ్రెస్ నాయకులు పాండు

**కోదాడ టౌన్, నవంబర్ 25 (ప్రజా జ్యోతి):**

? కోదాడలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దారిపై కొట్టుకుపోయిన మట్టి కారణంగా ప్రజలు రాకపోకలకు పడుతున్న ఇబ్బందులను గమనించిన కాంగ్రెస్ నాయకులు గంధం పాండు వెంటనే స్పందించారు. ఆయన తన సొంత ఖర్చులతో మట్టిని తోలించి, జేసీబీ సాయంతో రహదారిని చదును చేయించారు. అంతేగాక, పూర్తిగా పూడిపోయిన డ్రైనేజీ వలన దోమలు, అంటువ్యాధులు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారనే



స్థానికుల విన్నపంతో, డ్రైనేజీ పూడికను కూడా సొంతంగా తీయించి ఉపశమనం కల్పించారు. గతంలోనూ అదే ప్రాంతంలో కల్వర్టు నిర్మాణం, విద్యుత్ స్తంభాలు వేయించి ప్రజల ఇబ్బందులను తీర్చినట్లు గుర్తు చేశారు. 34వ వార్డు ప్రజలకు ఎన్ని ఇబ్బందులు ఉన్నా తాను ముందుండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వారి వెంట పల్లపు కృష్ణమూర్తి, గుంజా సతీష్, జమ్ముల తిరపయ్య, పల్లపు గురు స్వామి, పల్లపు శ్రీను, శంకర్, తురక అంతయ్య, పల్లపు ఏసు, ప్రతాప్, పద్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, మందులు పంపిణీ

**చౌటుప్పల్, నవంబర్ 25 ( ప్రజా జ్యోతి ) :**

చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మంగళవారం స్థానిక దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో డాక్టర్ సికీలంమెట్ల జయంత్ కుమార్, డాక్టర్ శివ ల ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ




కార్యదర్శి జలంధర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దుర్గయ్య, యాదయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మాధవి, దివిస్ ప్రతినిధులు ఎస్ సాయి కృష్ణ, జి వెంకటేశ్వర్లు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాలు జయప్రదం చేయాలి

నాంపల్లి,నవంబర్,25(ప్రజా జ్యోతి):మండలంలోని సీపీఐ పార్టీ మండల కార్యవర్గ సమావేశం పల్లె సైదులు సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి హాజరై మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాలు డిసెంబర్ 26, 2025 న ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.మన భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలుత గర్జించిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు.సీపీఐ గ్రామ శాఖ సమావేశాలు జరిపి సభ్యత్వం పునరుద్ధరణ డిసెంబర్ 15 వరకు పూర్తి చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. స్థానిక ఎన్నికల్లో సీపీఐ పోటికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జనం పాట జగన్ ,సిపిఐ మండల సహాయ కార్యదర్శి నేతాళ్ళ రాజు, మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, కోరే సత్తయ్య, నేరళ్ళ సైదులు, దండిగా వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.




# యాదాద్రి భువనగిరి జిల్లాలో మూడు విడతల ఎన్నికలు ఇలా...

జిల్లాలో మొత్తం 427 గ్రామపంచాయతీలు, 3704 వార్డులు

మొదటి విడతలో 153, రెండో విడతలో 150, మూడో విడతలో 124 పంచాయతీలకు ఎన్నికలు

మూడో విడతలో సంస్థాన్ నారాయణపురం మండలం

సంస్థాన్ నారాయణపురం,

నవంబర్ 25, (ప్రజాజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాలలో మొత్తం 427 గ్రామపంచాయతీలు, 3704 వార్డు మెంబర్లకు గాను మూడు విడతల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు జరిగిన రోజే ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను ప్రకటించనున్నారు. నవంబర్ 27న మొదటి విడత ఎన్నికలు ప్రారంభమై డిసెంబర్ 17న మూడు విడతల ఎన్నికలు పూర్తి కానున్నాయి. అందులో మొదటి విడతలో నవంబర్ 27 నుంచి నామినేషన్లను స్వీకరణ ప్రారంభం జరిగి డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహించనున్నారు. మొదటి విడతలో ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట, ఆత్మకూర్ యం, బొమ్మలరామారం, తుర్కపల్లి మండలాలలోని 153 గ్రామపంచాయతీలు, 1286 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. రెండో విడత నవంబర్ 30 నుంచి నామినేషన్లను స్వీకరించి డిసెంబర్ 14న పోలింగ్ జరగనున్నది. రెండో విడతలో ఐదు మండలాలు భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ, రామన్నపేట మండలాలకు చెందిన 150 గ్రామపంచాయతీలు, 1332 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మూడో విడతలో డిసెంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై డిసెంబర్ 17న ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఆరు మండలాలు సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్, అడ్డగూడూర్, మోత్కూర్, గుండాల, మూటకొండూరు మండలాలకు చెందిన 124 గ్రామపంచాయతీలు, 1086 వార్డులకు ఎన్నికలు నున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

# ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

**గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికారులు ఎన్నికల నియమాలను తప్పకుండా పాటించచాలి**

**ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులు అత్యంత బాధ్యతతో నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి**



**నల్గొండ నవంబర్ 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి హెచ్చరించారు. మంగళవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికారులు ఎన్నికల నియమాలను తు. చ తప్పకుండా పాటించచాలన్నారు. ఎంపీ డి ఓ లు, ఎం పి ఓ లు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మరోసారి అవసరమైన మౌలిక సదుపాయాలు పరిశీలించాలని చెప్పారు. ముఖ్యంగా విద్యుత్, తాగు నీరు, ర్యాంపులు, తదితర సౌకర్యాలు చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగ స్వాములైన అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులు అత్యంత బాధ్యతతో నిర్వహించాలని, ఎన్నికల విధుల్లో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించినా విధులకు హాజరు కాకపోయినా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్. జె శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎంపీడీవోలు, ఎంపీఓలు హాజరయ్యారు.

# కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా మిడ్డీ దొడ్డి రాజు

నార్కట్ పల్లి, నవంబర్ 25 ( ప్రజా జ్యోతి ): తెలంగాణరాష్ట్ర కుమ్మర సంఘం( టీ ఆర్ కె ఎస్ ) నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో నార్కట పల్లి మండల కమిటీ పూర్తిస్థాయిలో ఎన్నిక. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం( టి ఆర్ కె ఎస్ ) రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంతి రావు, ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ గార్ల నాయకత్వంలో రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగము, రాష్ట్ర రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర యువత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఏరుకొండ శ్రీనివాస్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు కంభంపాటి సత్యనారాయణ గార్ల సూచనలతో, నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం నార్కట్ పల్లి మండల కమిటీని నార్కట్ పల్లి లోని జి. ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో సర్వసభ్య సమావేశం జరిపి, పూర్తిస్థాయి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి నిమ్మనగోటి వెంకన్న అధ్యక్షతన నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా కన్వీనర్ రాధారపు భిక్షపతి, కో- కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు తాడూరి చంద్రం, నిమ్మనగోటి సత్తయ్య (ఎల్.ఐ.సి) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తదుపరి నార్కట్ పల్లి మండల పూర్తిస్థాయి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నార్కట్ పల్లి మండల శాఖ అధ్యక్షులుగా మిడిదొడ్డి రాజు, అసోసియేట్ అధ్యక్షులుగా మిడిదొడ్డి లింగస్వామి, గౌరవాధ్యక్షులుగా చేతరాజు సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా మాసంపల్లి సైదులు, కోశాధికారిగా బొడ్డుపల్లి శంకర్, ఉపాధ్యక్షులుగా రాచకొండ శంకర్, కొడిమాల చిరంజీవి, ఓరుగంటి సైదులు, రాధారపు నరసింహ, కార్యదర్శులుగా బొడ్డుపల్లి వెంకటేష్, రాధారపు సత్యనారాయణ, శిరసావాడ వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి యాదయ్య, గౌరవ సలహాదారులుగా రాధారపు భిక్షపతి, సిలివేరు పరమేష్ మరియు మరో పదిమందిని మంగళవారం నాడుకార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.



# గాయపడ్డ వైటీపీఎస్ కాంట్రాక్ట్ కార్మికున్ని ఆదుకోవాలంటూ సబ్ కలెక్టర్ కు వినతి



**మిర్యాలగూడ, నవంబర్ 25,( ప్రజాజ్యోతి ):**

యాదాద్రి పవర్ ప్లాంట్ లో ప్రమాదవశాత్తు శనివారం గాయపడ్డ కార్మికుడు గణేష్ ను ఆదుకోవాలంటూ మంగళవారం భారతీయ మజ్దూర్ మోర్చా నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఎమ్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగపు జంకారెడ్డి లు మాట్లాడుతూ బాధితుడికి సరైన వైద్యం అందించడం తోపాటు ఆర్థికంగా సహాయం చేయాలని కోరారు.

# నిజాయితీ చాటుకున్న 108 సిబ్బంది

మిర్యాలగూడ, నవంబర్ 25,( ప్రజాజ్యోతి ): అత్యవసర సమయాలలో ప్రాణాలను నిలిపే 108 సిబ్బంది.. క్షతగాత్రులను సకాలంలో తరలించడంతోపాటు వారి నగదును అందజేసి నిజాయితీ చాటుకున్నారు.సోమవారం అర్ధరాత్రి నేరేడుచర్లకు చెందిన ఇంజమూరి గోపి, ఇంజమూరి లక్ష్మణులు బైక్ పై వెళు తుండగా ప్రమాదం జరిగి తీవ్రగాయాల పాలయ్యారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది వారికి ప్రాథమిక చికిత్స అందించి అనంతరం మిర్యాలగూడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో పడిపోయిన రెండు సెల్ ఫోన్లు, 6700 నగదు ను ఆస్పత్రిలో సెక్యూరిటీకి అందించి బంధువులకు అప్పచెప్పాలని కోరారు. దీంతో ఈఎంటి స్వప్న, పైలట్ విజయ్ లను పలువురు అభినందించారు.



# ముంపు ప్రాంతంలో మున్సిపల్ కమిషనర్ పర్యటన

**నీరు తొలగించే పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశం**

చౌటుప్పల్, నవంబర్ 25 ( ప్రజా జ్యోతి ) : చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి రోడ్డులో సబ్‌స్టేషన్ వెనుక ఎర్రకుంట నిండటంతో నీట మునిగిన ఇళ్లను మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి మంగళవారం పరిశీలించారు. కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ముంపు నివారణకు తక్షణ చర్యల్లో భాగంగా నీటిని తొలగించే పనులు వెంటనే ప్రారంభించాలని సిబ్బందిని ఆదేశించారు. సర్వీస్ రోడ్డులో మోరీ%-%పైప్‌లైన్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం తీసుకురావాలని సూచించారు. సర్వే నం.171లోని ఇండోర్ స్టేడియం కంచె పనులు, మల్లికార్జున స్కూల్ వద్ద ఉన్న కల్వర్ట్%-%కాలువలను కమిషనర్ పరిశీలించారు. కాలువల్లో పేరుకున్న ఇసుకను తొలగించి శు భ్రపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఓ శ్రీధర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, వార్డు ఆఫీసర్ పవన్ కుమార్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్లు సునీల్, సంతోష్, బిల్ కలెక్టర్ ఉపేందర్, జవాన్లు నరసింహ, అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



# వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు....పట్టించుకోని అధికారులు

నాంపల్లి, నవంబర్ ,25(ప్రజా జ్యోతి):మండలంలోని రేవల్లిలో మంచినీటి దాహాన్ని తీర్చే మిషన్ భగీరథ నీళ్ల పైపులైను పగిలి ఊరు మధ్యలో నడిరోడ్డుపై వృధాగా నీళ్ళు పోతున్నాయి. నెల రోజుల కిందట ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో మండలంలోని 13 గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్ల సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ప్రజలు నీళ్ల కోసం అనేక సమస్యలను ఎదుర్కొన్నారు. త్వరగా పైప్ లైన్ మరమ్మతులు చేపట్టాలని కృష్ణా జలాలు సరఫరా చేయాలని స్థానికులు అధికారులను కోరారు. ఎట్టకేలకు అధికారులు స్పందించి హడావుడిగా నాసిరకం పైపులతో మరమ్మతులు చేపట్టారు.కానీ మంగళవారం ఒక్కసారిగా నీళ్లు వదిలేసరికి నాసిరకం పైపులతో మరమ్మతులు చేయడంతో పైపులు పగిలి నీళ్లు వృధాగా ఊరు మధ్యలో రోడ్డుపై ఏరులై పారాయి. ఇన్ని రోజులుగా నీళ్లు వస్తాయని, మంచినీటి దాహం తీరుతుందని ఆశగా ఎదురు చూసిన స్థానికులకు మళ్ళీ నిరాశే మిగిలింది. ఇప్పటికైనా అధికారులు శాశ్వత పరిష్కారం చూపి మరమ్మత్తులు చేపట్టి ప్రజల దాహం తీర్చాలని వేడుకున్నారు.



# పన్నుల వసూళ్లలో 100 శాతం లక్ష్యం సాధించాలి

## - మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూళ్లను వేగవంతం చేసి ఈ ఆర్థిక సంవత్సరం (2025%-%26) ముగిసే నాటికి 100 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలని మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం రోజున మున్సిపాలిటీ కార్యాలయంలో ఇంటి పన్ను, నీటి పన్ను మరియు ట్రేడ్ లైసెన్స్ పునరుద్ధరణలపై వార్డు అధికారులతో పాటు బిల్ కలెక్టర్లతో రివ్యూ సమావేశం నిర్వహించారు. అధికారులు వివరించిన గణాంకాల ప్రకారయప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఇంటి పన్ను మొత్తం 2 కోట్లు 76 లక్షల 9 వేలు లక్ష్యంగా నిర్దేశించారు. ఇందులో ఇప్పటివరకు కేవలం 64 లక్షల 55 వేలు మాత్రమే వసూలు కాగా, ఇంకా 2 కోట్లు 11 లక్షల 54 వేలు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. మొత్తం వసూళ్లలో ఇప్పటి వరకు 23.38శాతం మాత్రమే పూర్తయిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు%-%సిబ్బంది మరింత కృషి చేసి, ప్రతి



వార్డు స్థాయిలో పన్నుల చెల్లింపుదారులను ప్రోత్సహించి, పెండింగ్ ఉన్న మొత్తాన్ని త్వరితగతిన వసూలు చేయాలని కమిషనర్ సూచించారు. మార్చి 31, 2026 నాటికి పన్నుల వసూళ్లను 100 శాతం పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మేనేజర్ నిర్మల, సీనియర్ అసిస్టెంట్లు పి. ఆదిత్య, పి. రాజేష్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు ఎరువులే విక్రయించాలి

### నాణ్యత లోపాలు ఉంటే సంబంధిత డీలర్లపై చర్యలు

### - జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

**మిర్యాలగూడ, నవంబర్ 25,( ప్రజాజ్యోతి ):**

ఎరువుల దుకాణాల యజమానులు నాణ్యమైన విత్తనాలు ఎరువులనే విక్రయించాలని, నాణ్యత లోపాలు ఉంటే సంబంధిత డీలర్లపై కఠిన



చర్యలు తప్పవని హెచ్చరించారు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పి. శ్రావణ్ కుమార్. మంగళవారం పట్టణంలోని రైతుమిత్ర, సాయి మహేశ్వర, అమర్ సాయి, ఎంబి అక్కయ్య ఫర్టిలైజర్స్, తదితర షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా నాణ్యమైన విత్తనాలను,ఎరువులను కొనుగోలు చేయాలన్నారు. వాటి ధరలను నాణ్యతలను పూర్తిగా పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ప్రతిసారి విక్రయ రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని, వాటిని పంట కాల మొత్తం భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. నాణ్యతలో లోపాలు ఉన్నట్లయితే అధికారులతో ఫిర్యాదు చేయాలని సంబంధిత డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

రైతులకు సూచన :- ఈ సందర్భంగా యాసంగి వ్యవసాయ సాగుపై రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం జిల్లాలో చలి తీవ్రత అధికంగా ఉన్నందున, రైతులు విత్తనాలు నాటే కార్యక్రమాన్ని ఒక వారం రోజులపాటు వాయిదా వేసుకోవటం మంచిదని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, ఇంచార్జ్ ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్, సిబ్బంది ఉన్నారు.

# రెండవసారి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా కుకుడాల మహేందర్ రెడ్డి

### ప్రధాన కార్యదర్శిగా లవణం ఉపేందర్

**రామన్నపేట నవంబర్ 25 ప్రజా జ్యోతి**

రామన్నపేట ప్రెస్ క్లబ్ కమిటీని గౌరవ సలహాదారులు కనుతాల శశిధర్ రెడ్డి(సాక్షి) అధ్యక్షతన సోమవారం సాయంత్రం పట్టణ కేంద్రంలో సమావేశం అయ్యారు. అనంతరం కమిటీని పునర్వ్యవస్థీకరణ చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎండి తఖియోద్దిన్,(నమస్తే తెలంగాణ) తెలుసూరి మల్లేశం(శనార్ధి తెలంగాణ),అధ్యక్షులుగా కుకుడాల మహేందర్ రెడ్డి(ఆంధ్రప్రభ) ప్రధాన కార్యదర్శిగా లవణం ఉపేందర్(ప్రజా జ్యోతి), ఉపాధ్యక్షులుగా బోయపల్లి యాదయ్య(మనం), మద్దెగల్ల నరసింహ (జనం సాక్షి), కోశాధికారిగా జినుకల





శ్రీనివాస్ (తెలంగాణ కేసరి), సహాయ కార్యదర్శిగా మీర్జా అర్షద్ బెగ్ (మన తెలంగాణ), ఆర్గనైజర్ గా మాంద్ర సత్యనారాయణ(ప్రజాతంత్ర), ప్రచార కార్యదర్శిగా బొడ్డు పరుశు రాం(తొవ్వ) కార్యవర్గ సభ్యులుగా నడిగోటి కృష్ణ(ప్రజా సాక్షి)ను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు కుకుడాల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లవణం ఉపేందర్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన సీనియర్లు కనుతాల శశిధర్ రెడ్డి, ఎండి తఖియొద్దిన్, తెలుసూరి మల్లేశం లకు కృతజ్ఞతలు తెలిపారు.

# చింతల భూపాల్ రెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జి శ్రీనివాసచారి




**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 25, (ప్రజాజ్యోతి) : ఇటీవల మరణించిన సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చింతల భూపాల్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ త్వరలో జరిగే పంచాయితీ ఎన్నికల్లో పనిచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గుంటూజు శ్రీనివాస చారి కోరారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మంగళవారం మండల సమావేశం జరిగింది. అందులో ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన చింతల భూపాల్ రెడ్డికి సమావేశంలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ చింతల భూపాల్ రెడ్డి సర్పంచ్ గా, సిపిఎం నాయకునిగా చౌటుప్పల్ ప్రాంతంలో అనేక పోరాటాలలో ముందు నిలిచాడన్నారు. నిరంతరం ప్రజల కోసం, సిపిఎం పార్టీ కోసం పనిచేశాడన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కార్యకర్తలు ముందుకు సాగాలని శ్రీనివాస్ ఆచారి కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దూడ యాదిరెడ్డి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు దోనూరు నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు చింతకాయల నరసింహ, పిట్ట రాములు, నాయకులు కేశిరెడ్డి జయమ్మ, రావిరాల మల్లేష్, బత్తుల వెంకటేశం, కర్తల భిక్షం ,రాచకొండ కృష్ణ, చాడా నరసింహ, దౌల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మిర్యాలగూడ, నవంబర్ 25,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం అవంతిపురం వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు బైకులు ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన జరిగింది. రూరల్ ఎస్సై ఎం.లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రానికి చెందిన ఎలక్ట్రిషన్ గొర్ల నాగేశ్వరరావు మిర్యాలగూడ నుండి విద్యుత్ వైరు కొనుగోలు చేసి బైక్ పై తీసుకు వెళు తుండగా, అవంతిపురం మార్కెట్ యార్డు సమీపంలో గ్రామానికి చెందిన వ్యక్తి పల్సర్ బైక్ పై అతివేగంగా, అజాగ్రత్తగా వస్తూ బైకును ఢీకొట్టడంతో నాగేశ్వరరావు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు హుటాహుటిన అతన్ని ఆటోలో మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రతిని కుమారుడు అభిరామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

హాలియా,నవంబర్25(ప్రజా జ్యోతి): సీఎం సహాయ నిధి పథకం పేద ప్రజలకు వరం లాంటిదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన గాద పుల్లయ్య కు మంజూరైన రూ 28 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడే పేద



ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సీఎం సహాయనిది పథకం ఒక వరం లాంటిదని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో వడ్డే లింగారెడ్డి,బద్దెపాక విగ్నేష్,గాదే చంద్రయ్య పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థాన హుండీ ఆదాయం 4,80,77,919

**భూదాన్ పోచంపల్లి, నవంబర్ 25 (ప్రజాజ్యోతి):**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి



దేవస్థానంలో సోమవారం జరిగిన పరకమణి కార్యక్రమంలో హుండీ లెక్కింపు పూర్తయ్యింది. ఈ లెక్కింపులో మొత్తం 4,80,77,919 రూపాయల ఆదాయం నమోదైనట్లు దేవస్థాన వర్గాలు వెల్లడించాయి. ఈ సేవ కార్యక్రమంలో భూదాన్ పోచంపల్లి పట్టణానికి చెందిన శ్రీ పుండరీక భక్త సేవా సమాజం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సూరపల్లి రవీందర్ ఆధ్వర్యంలో బిట్ల చంద్రశేఖర్, అడేపు ఎల్లమ్మ, అడేపు జ్యోతి, మిరియాల గీత, బొమ్మ భాగ్యలక్ష్మి, రచ్చ హేమలత, బడుగు మల్లికార్జున్, గొట్టిపాముల ఉపేందర్ తదితరులు సేవ నిర్వహించారు. మొత్తం 212 మంది సేవ సభ్యులు హుండీ లెక్కింపు కార్యక్రమంలో శ్రద్ధగా పాల్గొని భక్త సేవ చేసినట్లు సమాజం అధ్యక్షులు చిట్టిమల్ల లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# బీసీలను వంచిస్తున్న కేంద,రాష్ట్ర ప్రభుత్వాలు

**చక్ర హరి రామరాజు, బీసీ జెఏసి చైర్మన్**

**నల్లగొండ నవంబర్ 25 (ప్రజా జ్యోతి)**

నల్లగొండ జిల్లా గ్రామ పచాయితీ ఎన్నికలలో బీసీలను రాజకీయ సమాధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 46 వ్యతిరేకంగా మంగళవారం రోజున రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మల దహనం చేయుటకు రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా మన నల్లగొండ పట్టణ కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం దగ్గర ఈరోజు అనగా 25 నవంబర్ 2025 రోజున మధ్యాహ్నం 3 గంటలకు చక్రహరి రామరాజు బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలను దహనం చేయనైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చక్ర హరి రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన జీవో నెంబర్ 46 బీసీలకు గుదిబండ లాగా మారిందని అన్నారు. నల్లగొండ జిల్లాలో 2019లో బీసీలకు 164 స్థానాలు ఉండగా ఈ జీవో ప్రకారం 140 స్థానాలు మాత్రమే కేటాయించిందన్నారు. దీనివలన 24 స్థానాలు కోల్పోయిమన్నారు. ఇది బీసీలకు గొడ్డలి పెట్టి లాంటి జీవో అన్నారు. ప్రభుత్వం వెంటనే మార్పులు చేస్తూ పాత సీట్లను యధావిధిగా కొనసాగించలనారు. ఈ కార్యక్రమంలో కేశ బోయిన శంకర్ ముదిరాజ్, చొల్లేటి ప్రభాకర్, కాసోజు విశ్వనాథం, నల్ల సోమ మల్లన్న, నకరికంటి కాశయ్య గౌడ్, కంది సూర్యనారాయణ, చొల్లేటి రమేష్, వాడపల్లి సాయిబాబా, నల్ల మదు యాదవ్, గుంటోజు గోవర్ధన్, జెల్లా ఆదినారాయణ, గంజి బిక్షమయ్య నేత, మెరుగు సర్వయ్య ముదిరాజ్, సింగారం మల్లయ్య ముదిరాజ్, , కస్తూరి దామోదర్, సింగం సుధాకర్, తరుణ్, శివ, అరవింద్, ప్రవీణ్, విష్ణు, రవి పాల్గొన్నారు.



# నూతన పట్టణ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

## చైర్మన్ గా కమిషనర్ జి. శ్రీనివాస్

**మిర్యాలగూడ, నవంబర్ 25,( ప్రజాజ్యోతి ):**

మహిళా శిశు సంక్షేమ శాఖ, పట్టణ మెప్మా ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నూతనంగా పట్టణ స్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. చైర్మన్ గా మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసు ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో బాల్యవివాహాలను నిషేధించాలని, స్కూల్ డ్రాప్ అవుట్స్ జరగకుండా చూడాలన్నారు. భ్రూణ హత్యలు, శిశు విక్రయాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు సంబంధిత అధికారులు ప్రజలు సహకారం అందించాలని కోరారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించి బాలల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు కే నాగమణి, నజీమా బేగం, సిహెచ్ పద్మ, లీలా కుమారి, మెప్మా టిఎంసి బక్కయ్య, సీఈవోలు సతీష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నార




# మలక్ పేట యశోద ఆసుపత్రుల అత్యుత్తమమైన వైద్య సేవలు

## ప్లాసెంటా అక్రెటా అనే సమస్య తో హాస్పిటల్ కు వచ్చిన గర్భిణి

## ఐ వి ఎఫ్ ద్వారా గర్భం దాల్చిన మహిళ

## తల్లి బిడ్డ ప్రాణాలు కాపాడిన యశోదా హాస్పిటల్

**నల్గొండ నవంబర్ 25 (ప్రజా జ్యోతి)**

హైద్రాబాద్ లోని మలక్ పేట యశోద హాస్పిటల్ లో అరుదైన చికిత్స చేసి తల్లి బిడ్డ ప్రాణాలు కాపాడినట్టు సీనియర్ గైనకాలజిస్ట్ లేపాక్షి దాసరి తెలిపారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉన్న మనోరమ హెూటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నల్లగొండ కు చెందిన ఊర్మిళ అనే గర్భిణీ ప్లాసెంటా అక్రెటా అనే సమస్య తో హాస్పిటల్ కు వచ్చిందని, సీనియర్ వైద్యులైన గైనకాలజిస్ట్ ల తో పాటు యూరాలజిస్ట్, అనస్థెషియా సహకారం తో తల్లి బిడ్డలకు ఎలాంటి ప్రాణాపాయం లేకుండా విజయవంతంగా శాస్త్ర చికిత్స చేసి రక్షించినట్టు తెలిపారు. ఐ వి ఎఫ్ ద్వారా గర్భం ధరించిన ఊర్మిళ, ప్లాసెంటా ప్రీవియా, ప్లాసెంటా అక్రెటా, ప్రీ–గెస్టేషనల్ డయాబెటిస్, హైపోథైరాయిడిజం, గర్భధారణ సమయంలో హైపర్‌టెన్షన్ వంటి సమస్యలతో యశోదా ఆసుపత్రికి వచ్చారని తెలిపారు. అయితే ఆమెకు ప్లాసెంటా అక్రెటా తో పాటు కడుపు లో టీబీ కారణంగా ఆమెకు ద్వారం చాలా బిర్రబిగుసుకుపోయి, కొయ్యబారిపోయి ఉందని శస్త్ర చికిత్స మాకు సవాలు గా మారిందని తెలిపారు.ప్లాసెంటా పూర్తిగా అతుక్కుపోయి ఉండటం వల్ల సబ్ టోటల్ సిజేరియెన్ హిస్ట్రక్టమీ చేయాల్సి వచ్చిందని, మొత్తంగా గర్భాశయాన్ని కూడా తొలగించాల్సి వచ్చిందని ఆమె తెలిపారు. ప్లాసెంటా అక్రెటా చాలా తీవ్రమైనది. డెలివరీ సమయంలో తీవ్రమైన రక్తస్రావం జరిగి తక్షణ సహాయం అందకపోతే తల్లి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది.ఫ్రోజెన్ పెల్విస్ ఉన్నప్పటికీ మా బృందం సకాలంలో సరైన శస్త్రచికిత్స చేసి తల్లి,బిడ్డను కాపాడగలిగిందని తెలిపారు. మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ..ఈ కేసు యశోదా ఆసుపత్రి, మలక్‌పేట్ లో అందుబాటులో ఉన్న అత్యాధునిక ప్రసూతి అత్యవసర వైద్య సేవలు, ఐ సి యు, ఇంటర్వెన్షనల్ సర్జరీ టీముల వృత్తి నైపుణ్యానికి అద్భుతమైన ఉదాహరణ. అత్యంత క్లిష్టతరమైన పరిస్థితుల్లో కూడా ప్రాణాన్ని కాపాడే యశోదా ఆసుపత్రుల అత్యుత్తమమైన సేవలకు చక్కటి ఉదాహరణగా నిలుస్తోందని తెలిపారు.అత్యాధునిక ప్రసూతి అత్యవసర వైద్య సేవలు, ఐ సి యు, ఇంటర్వెన్షనల్ సర్జరీ టీముల సేవలు, నిపుణులైన వైద్య బృందాలు యశోదా ఆసుపత్రి శాఖలన్నింటిలోనూ 24 గంటలూ అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని వారు తెలిపారు. ఈ సమావేశం లో మలక్ పేట యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర లక్ష్మణ్ శ్రీకాంత్, వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సాఫ్ట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

**చింతలపాలెం నవంబర్ (ప్రజా జ్యోతి) :**

ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి 69వ ఎస్ జీ ఎఫ్ అండర్ - 14, అండర్ - 17 బాలబాలికల సాఫ్ట్‌బాల్ సెలెక్షన్ ట్రయల్స్ చింతలపాలెంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళవారం నిర్వహించారు. చింతలపాలెం మండల



తహశీల్దార్ టి. సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢతతో పాటు చదువులో చురుకుదనం పెరుగుతుందని అన్నారు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన సుమారు 140 మంది క్రీడాకారులు ఈ సెలెక్షన్ ట్రయల్స్‌లో పాల్గొన్నారు. సెలెక్షన్‌లో భాగంగా ఎంపికైన అండర్-14, అండర్-17 బాలబాలికల జట్లు వచ్చే నెల జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొననున్నాయి. ప్రతి విభాగం నుంచి 16 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి నారపరాజు శ్రీనివాస్, పిఎసి చైర్మన్ వేములూరి రంగాచారి, సూర్యాపేట జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి ఎం. కిరణ్ కుమార్, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని శ్రీనివాస్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు వీరన్న, నల్లగొండ బేస్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చిర్ర మల్లేష్, నల్లగొండ రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దాసరి పృథ్వీరాజ్, భువనగిరి సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఇంచార్జ్ ఆర్. వీరేశం, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు మధు, శోభన్, రవి శేఖర్, రాజ్ కుమార్, బి. ఉదయ్ కిరణ్, డి. బాలాజీ, షేక్ ఇమామ్ సాహెబ్, షేక్ అబుబకర్ సిద్ధి, ఇందిరాల క్రాంతి కుమార్, షేక్ రియాజ్, బి. లలిత, స్థానిక వ్యాయామ ఉపాధ్యాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉస్మాన్ షేక్ తదితరులు హాజరయ్యారు.

## ఇతర పార్టీల్లో గెలిచిన వారిని ఎట్టి పరిస్థితుల్లో చేర్చుకోం: జగ్గారెడ్డి

**పంచాయతీ ఎన్నికల్లో పార్టీ విధేయులకే ప్రాధాన్యత**

**వచ్చే ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేయబోనని స్పష్టీకరణ**

**రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చెప్పినా విననని వ్యాఖ్య**

**హైదరాబాద్,**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విధేయులకే ప్రాధాన్యత ఇస్తామని తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో ఇతర పార్టీల మద్దతుతో గెలిచిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ తాము చేర్చుకోబోమని స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేయనని అన్నారు. భార్య నిర్మలను అసెంబ్లీ ఎన్నికల బరిలో దింపుతానని తెలిపారు. తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి మాట్లాడినా తన నిర్ణయం మారదని స్పష్టం చేశారు. తాను ఎన్నికల బరిలో ఉండనని తేల్చిచెప్పారు. కాగా, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూలు, నోటిఫికేషన్ ఈ సాయం త్రం విడుదల కానుంది. 31 జిల్లాల్లోని 545 గ్రామీణ మండలాల్లోని 12,760 పంచాయతీలు, 1,13,534 వార్డుల్లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయనుంది. మూడు విడల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులతో స్థానిక సంస్థ ఎన్నికలసలహాలు సూచనలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.

**రామన్నపేట నవంబర్ 25 ప్రజా జ్యోతి.**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికలపై



సన్నాహక సమావేశం నిర్వహించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య.ఈ సందర్భంగా మాట్లాడుతూ.స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్దంగా ఉండాలి.గ్రామాల్లో బిఆర్ఎస్ సానుభూతిపరులను, కేసీఆర్ అభిమానులను ఏకం చెయ్యాలి.గత పదేళ్ళలో కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే మన అభ్యర్థులను గెలిపిస్తాయి.రెండేళ్ల నుండి కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.కాంగ్రెస్ చేసిన మోసాలు, బిఆర్ఎస్ పార్టీ చేసిన సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ప్రజల దగ్గరకు వెళ్ళండి.కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోయామని ప్రజలు స్పష్టమైన అవగాహనతో ఉన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సర్వేలలో బిఆర్ఎస్ పార్టీదే హవా.కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టే ధైర్యం లేక ఇన్ని రోజులు కాలయాపన చేసింది.స్వల్ప కాలంలో ఎక్కువ వ్యతిరేకత మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.మనకు ఉన్న ప్రతి అనుకూల పరిస్థితులను సద్వినియోగం చేసుకోవాలి.గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇస్తూ పార్టీ విజయానికి దోహదపడాలి. ఈ

కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంధాల రాములు, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి ,మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ ,వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్, గొరిగే నరసింహ, పున్న వెంకటేశం, మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి, బందెల యాదయ్య, జిల్లా నాయకులు బందేల రమేష్ ,ఎస్కే చాంద్, పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయి, నాయకులు భక్తుల వెంకటేశం, జంగిలి నరసింహ, బాలగోని నరసింహ, మంటి లింగస్వామి ,కోళ్ళ కిషన్, జాడ సంతోషం, బొడ్డు అల్లయ్య, పోతరాజు శంకరయ్య, ఆవుల నరేందర్, దాసరి శ్రవణ్ రెడ్డి, బండ శ్రీధర్ రెడ్డి, ఆవుల శ్రీధర్ ,గర్దాస్ విక్రమ్, గుండాల రాంబాబు, మామిళ్ల అశోక్, బొల్లం సతీష్, పున్న వెంకటేశం ,గంగుల రాఘవరెడ్డి, ముక్కామల నరేందర్, బొడ్డుపల్లి రాజు, కోడి పాండు, ఎండి అజాజ్ ,చాలా అమరేందర్ రెడ్డి, బొలుగుల కృష్ణ, నల్ల సైదులు, బంగాళా యాదగిరి, కేశవీరస్వామి, అనంత చారి, మామిళ్ళ కుమార్, ఎం.డి మోసబ్ ,ఎండి ఆజాద్, కల్లూరి నరేష్, చెరుకు ఉపేందర్, చిట్టి మాల అంజయ్య, వర్గాల రవీందర్, మల్లేశం, మహేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

